RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, జూలై 20, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 86 | పేజీలు: 8 | వెల : రూ.1




## ఢిల్లీలో అఖిలపక్ష భేటీలో రగడ.. విపక్షాల వాకౌట్

**రేపటి నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు**

**నేడు అఖిలపక్ష భేటీలో గందరగోళం**

**టీఎంసీ రెబల్ ఎంపీలను ఆహ్వానించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు**

## నేటి నుంచి హైదరాబాద్‌లో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

### క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణమే లక్ష్యం: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్, జూలై 20 (వాయిస్ టుడే): మహానగరం హైదరాబాద్‌లో పేదలకు గౌరవప్రదమైన సొంతింటిని అందించే లక్ష్యంతో క్యూర్ (CURE) పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి నేటి నుంచి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు లిపొన్నం ప్రభాకర్, లిలిదుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ జిల్లా మంత్రి లిలిమహ్మద్ అజారుద్దీన్‌లితో కలిసి ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు విధానం, అర్హతలు, బ్రోచర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. మొదటి విడతలో క్యూర్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లి500 ఇళ్ల చొప్పునలి నిర్మాణాన్ని ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్ మహానగర పరిధిలో మొత్తం లిలక్ష ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమనిలి పేర్కొన్నారు. గ్రామం నుంచి మహానగరం వరకు ప్రతి నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ముఖ్యమంత్రి లిఎ. రేవంత్ రెడ్డిలి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ సంకల్పమని మంత్రి అన్నారు. పేదల సొంతింటి కలలను సాకారం చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య కార్యక్రమమని స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో లి2.50 లక్షల ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో 1 లక్ష ఇళ్లు కలిపి మొత్తం లి3.50 లక్షల కొత్త ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికిలి ప్రభుత్వం శ్రీకారం చుడుతోందన్నారు. గత ఏడాది మంజూరు చేసిన లి4.50 లక్షల ఇళ్లతో కలిపి మొత్తం 8 లక్షలకు పైగాలి పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ఒకేసారి ముగిసే పథకం కాదని, రాష్ట్రంలో గూడు లేని ప్రతి అర్హ నిరుపేద కుటుంబానికి గౌరవప్రదమైన సొంతింటిని నిర్మించి అందించే వరకు ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాలపై ప్రధానంగా దృష్టి సారించిన ప్రభుత్వం, ఇప్పుడు హైదరాబాద్‌తో పాటు పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల కోసం కూడా ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. నగరంలో పేదల ఇళ్ల నిర్మాణానికి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఒక ఎకరం నుంచి ఐదు ఎకరాల వరకు స్థలాలను సేకరించినట్లు తెలిపారు. ఈ స్థలాల్లో ఆధునిక సౌకర్యాలతో లిపది అంతస్తుల వరకు బహుళ అంతస్తుల భవనాలనులి నిర్మించి, అర్హులైన పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాలను కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గాన్ని ప్రత్యేక యూనిట్‌గా తీసుకుని ఈ పథకాన్ని అమలు చేస్తున్నందున, దరఖాస్తుదారులు తాము నివసిస్తున్న నియోజకవర్గంలోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం పారదర్శకంగా అర్హులను ఎంపిక చేసి దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తుందని, రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## కరవు నుంచి రైతులను కాపాడాలంటే కాళేశ్వరం మోటార్లు ప్రారంభించాలి: హరీశ్



సిద్దిపేట, జూలై 19 (వాయిస్ టుడే): కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగర్‌కు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల రైతులు ఆదివారం 15 కిలోమీటర్ల మేర మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఇది బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన కార్యక్రమం కాదని, పూర్తిగా చిన్నకోడూరు మండల రైతుల స్వచ్ఛంద ఆధ్వర్యంలో జరిగిన పాదయాత్ర అని స్పష్టం చేశారు. అనంతగిరి, రంగనాయక సాగర్ రిజర్వాయర్లు మండల పరిధిలో ఉండటంతో రైతులే తనను ఆహ్వానించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారని తెలిపారు. రైతుల పంటలను కరవు నుంచి కాపాడాలంటే ప్రభుత్వం తక్షణమే కాళేశ్వరం మోటార్లను ప్రారంభించి రంగనాయక సాగర్‌కు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రంగనాయక సాగర్‌తో పాటు మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్లను కూడా నింపాలని కోరారు. 15 కిలోమీటర్ల పాదయాత్ర ఉదయం ప్రారంభమై మధ్యాహ్నానికే పూర్తయిందని, రైతుల సంకల్పానికి ఇది నిదర్శనమని హరీశ్ రావు అన్నారు. ఈ ఉద్యమం పూర్తిగా రైతుల ఆధ్వర్యంలో సాగిందని, ఇతర మండలాల ప్రజలు ఇందులో పాల్గొనలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సమర్థంగా వినియోగించడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. కాళేశ్వరం మోటార్లను ప్రారంభించకపోవడంతో రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ వంటి రిజర్వాయర్లు నీటి కొరతను ఎదుర్కొంటున్నాయని అన్నారు. ప్రస్తుతం రంగనాయక సాగర్‌లో నీటి మట్టం గణనీయంగా తగ్గిపోయిందని, ఒకప్పుడు నీటితో నిండుగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు రాళ్లు, గుట్టలు, తాటి చెట్లు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం ద్వారా నీటిని ఎత్తిపోసి ఉంటే రంగనాయక సాగర్ నిండి రైతులకు సాగునీటి సమస్య తలెత్తేది కాదని హరీశ్ రావు అభిప్రాయపడ్డారు. రైతుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించాలని, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఉద్యమాల బాట పట్టే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం మోటార్లను వెంటనే ప్రారంభించి రంగనాయక సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లకు నీటిని అందించాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ పాదయాత్రలో చిన్నకోడూరు మండల రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అఖిలపక్ష సమావేశంలో తెలంగాణ సమస్యలపై గళమెత్తిన ఎంపీ వద్దిరాజు

### ఎల్‌నినో, కాళేశ్వరం, సింగరేణి, జాతీయ ప్రాజెక్టులపై కేంద్రానికి కీలక వినతులు

న్యూఢిల్లీ, జూలై 20 (వాయిస్ టుడే): పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ఆదివారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు లివద్దిరాజు రవిచంద్రలి తెలంగాణ ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి లికల్వకుంట్ల చంద్రశేఖర్ రావులి ఆదేశాల మేరకు తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలను సమావేశంలో ప్రస్తావించినట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, రిజర్వాయర్లు, చెరువులు ఎండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, సాగు, తాగునీటి సమస్యలు తీవ్రరూపం దాల్చాయని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. విద్యుదుత్పత్తి తగ్గిపోవడంతో రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపైనా ప్రభావం పడుతోందని వివరించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాడిచర్ల--2 బొగ్గు గనిని సింగరేణికి అప్పగించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, కోయగూడెం-3, సత్తుపల్లి-3, శ్రావణపల్లి, గోలేటి, మణుగూరు, పూసపల్లి, మాదారం, కేకే బొగ్గు గనులను కూడా సింగరేణి సంస్థకు బదిలీ చేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. దీంతో బొగ్గు ఉత్పత్తి పెరగడమే కాకుండా సింగరేణి సంస్థ బలోపేతం అవుతుందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కాళేశ్వరం బహుళ దశల ఎత్తిపోతల పథకంలోని కన్నేపల్లి పంపింగ్ స్టేషన్‌ను పూర్తి స్థాయిలో వినియోగించడంతో పాటు పాలమూరు-రంగారెడ్డి లేదా కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అంబేడ్కర్- వార్ధా, సీతమ్మ, సమ్మక్క-సారలమ్మ సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి దృష్ట్యా ఆదిలాబాద్ సీసీఐ కర్మాగారాన్ని పునరుద్ధరించాలని, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆదిలాబాద్, మామునూరు, కొత్తగూడెం విమానాశ్రయాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్రాన్ని కోరారు. ఓబీసీలు, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అమలు చేయడం, ఓబీసీలకు ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు, హైదరాబాద్ మెట్రో రెండో దశకు అనుమతులు, భద్రాచలం సమీపంలోని ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయడం, రాష్ట్రానికి ఐఐఎం మంజూరు చేయడం వంటి అంశాలను కూడా అఖిలపక్ష సమావే శంలో ప్రస్తావించినట్లు ఎంపీ వద్దిరాజు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి సంబంధించిన న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.




## జపాన్ ఓపెన్ సూపర్-750 టైటిల్ విజేత పీవీ సింధుకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

హైదరాబాద్, జూలై 19 (వాయిస్ టుడే): జపాన్‌లో జరిగిన ప్రతిష్ఠాత్మక జపాన్ ఓపెన్ సూపర్-750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ విభాగంలో టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత స్టార్ షట్లర్ లిపీవీ సింధుకు తెలంగాణ ముఖ్యమంత్రి లిలిఎ. రేవంత్ రెడ్డిలి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. కెరీర్‌లో తొలి లిసూపర్-750 టైటిల్‌లి సాధించడం భారత బ్యాడ్మింటన్ చరిత్రలో మరో గర్వకారణమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రపంచస్థాయి టోర్నీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలవడం దేశానికి, తెలంగాణకు గర్వకారణమని అన్నారు. అంకితభావం, కృషి, క్రమశిక్షణ, పట్టుదలతో అంతర్జాతీయ వేదికపై వరుస విజయాలు సాధిస్తూ దేశ కీర్తిని ప్రపంచానికి చాటుతున్న పీవీ సింధు భారత యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ టైటిళ్లు సాధించి భారత త్రివర్ణ పతాకాన్ని మరిన్ని సందర్భాల్లో రెపరెపలాడించాలని ఆకాంక్షించారు. పీవీ సింధు సాధించిన ఈ విజయం దేశంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చేదిగా నిలుస్తుందని, భారత బ్యాడ్మింటన్‌కు మరింత గుర్తింపు తీసుకువస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సందేశంలో పేర్కొన్నారు.





## రెండోసారి ప్రపంచ విజేతగా స్పెయిన్.. కన్నీళ్లతో మైదానాన్ని వీడిన అర్జెంటీనా!

**ఫిఫా వరల్డ్ కప్ 2026 ఫైనల్లో అర్జెంటీనాపై స్పెయిన్ ఘనవిజయం**

**ఎక్స్‌ట్రా టైమ్‌లో సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ ఫెర్రాన్ టోర్రెస్ చారిత్రాత్మక గోల్**

**రెండో ఎల్లో కార్డుతో 10 మందికే పరిమితమైన అర్జెంటీనా జట్టు**

**లూయిస్ డి లా ఫ్యూయెంటె నేతృత్వంలోని స్పెయిన్‌కు ఇది 2వ ప్రపంచకప్ టైటిల్**

**టోర్నీ మొత్తంలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా నిలిచిన స్పెయిన్**

ఫుట్‌బాల్ ప్రపంచంలో సరికొత్త రాజు అవతరించాడు. న్యూయార్క్ న్యూజెర్సీ స్టేడియం వేదికగా జరిగిన ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనాను వణికించి స్పెయిన్ విశ్వవిజేతగా నిలిచింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో ఎక్స్‌ట్రా టైమ్‌లో సబ్‌స్టిట్యూట్ ఆటగాడు ఫెర్రాన్ టోర్రెస్ చేసిన ఏకైక అద్భుత గోల్‌తో స్పెయిన్ 1-0 తేడాతో అర్జెంటీనాపై విజయం సాధించింది. 2010లో సౌతాఫ్రికాలో తొలిసారి కప్ గెలిచిన తర్వాత స్పెయిన్‌కు ఇది రెండో ప్రపంచకప్ కావడం విశేషం. నిర్ణీత 90 నిమిషాల ఆట ముగిసేసరికి ఇరు జట్లు ఒక్క గోల్ కూడా చేయలేకపోవడంతో మ్యాచ్ ఎక్స్‌ట్రా టైమ్‌కు దారితీసింది. అయితే, మ్యాచ్ 106వ నిమిషంలో నికో విలియమ్స్ హెడర్ ద్వారా అందించిన పాస్‌ను అందుకున్న ఫెర్రాన్ టోర్రెస్.. తన ఎడమ కాలితో అర్జెంటీనా గోల్ కీపర్ ఎమిలియానో మార్టినెజ్‌ను ఏమార్చుతూ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపాడు. ఈ ఒక్క గోల్‌తో స్పెయిన్ శిబిరంలో సంబరాలు మిన్నంటాయి. ఆ తర్వాత స్పెయిన్ మరో గోల్ చేసినప్పటికీ, ఫౌల్ కారణంగా అంపైర్ దాన్ని తిరస్కరించారు. ఈ మ్యాచ్‌లో స్పెయిన్ జట్టు మెరుగైన ప్రదర్శన కనబరిచింది. అర్జెంటీనా గోల్ కీపర్ మార్టినెజ్ స్పెయిన్ దాడులను పదేపదే అడ్డుకున్నప్పటికీ, అర్జెంటీనా అటాకింగ్ మాత్రం ఆకట్టుకోలేకపోయాడు. స్పెయిన్ డిఫెండర్లు అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీని పూర్తిగా కట్టడి చేశారు. దీనికి తోడు నిర్ణీత సమయం ముగిసే లోపు అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ ఎంజో ఫెర్నాండెజ్ రెండో ఎల్లో కార్డు (రెడ్ కార్డ్) లభించడంతో మైదానం వీడాడు. దీంతో ఎక్స్‌ట్రా టైమ్‌లో అర్జెంటీనా 10 మంది ఆటగాళ్లతోనే ఆడాల్సి వచ్చింది. ఈ ఓటమితో గత ప్రపంచకప్ విజేత అయిన అర్జెంటీనా టైటిల్‌ను నిలబెట్టుకోవడంలో విఫలం కాగా, లూయిస్ డి లా ఫ్యూయెంటె నేతృత్వంలోని స్పెయిన్ టోర్నీలో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఛాంపియన్‌గా నిలిచింది.

వాయిస్ ఆఫ్ ప్రజలు

సోమవారం, జూలై 20, 2026

# శ్రీ అగస్త్య పీఠంలో ఆధ్యాత్మిక శోభ



## శ్రీ గాయత్రీ దేవికి అమ్మవారికి సారె సమర్పణ మహోత్సవం

## ఐదు వేల మంది మహిళలతో మహా కుంకుమార్చన

## డప్పు వాయిద్యాలు, భక్తి నృత్యాలతో కోలాహలం



వీరులపాడు మండలం, నరసింహారావుపాలెం, జూలై 19 (వాయిస్ టుడే): ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం నరసింహారావుపాలెం గ్రామ శివారులోని శ్రీ అగస్త్య పీఠం ఆధ్యాత్మిక వెలుగులతో కళకళలాడింది. శ్రీ సుగుణానంద మహర్షి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గాయత్రీ దేవికి అమ్మవారి సారె సమర్పణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాది మంది మహిళలు పట్టుచీరలు, పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు, మంగళ ద్రవ్యాలతో కూడిన సారె ను తీసుకుని డప్పు వాయిద్యాలు, మంగళ వాద్యాలు, భక్తి గీతాలు, ఆటపాటలు, సాంప్రదాయ నృత్యాల మధ్య ఊరేగింపుగా పీఠానికి చేరుకున్నారు. "జై గాయత్రీ మాతా" నినాదాలతో మార్మోగిన ఆ ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పచ్చని కొండలు, పంట పొలాల మధ్య ఉన్న పీఠం అమ్మవారి స్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ గాయత్రీ దేవికి మహాభిషేకం, ప్రత్యేక అర్చనలు, అలంకరణ, మహా మంగళహారతి, గాయత్రీ మంత్ర పారాయణం, హోమాలు నిర్వహించారు. దేశ శాంతి, లోకక్షేమం, సకాల వర్షాలు, ప్రజల ఆయురారోగ్యాలు, కుటుంబ సౌఖ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

### 2 వేల మంది మహిళలతో వారాహి అమ్మవారికి మహా కుంకుమార్చన

ఈ సందర్భంగా శ్రీ వారాహి అమ్మవారికి టోకెన్ విధానంలో సుమారు 2 వేల మంది మహిళలతో ఉచిత మహా కుంకుమార్చన నిర్వహించారు. భక్తి పారవశ్యంతో మహిళలు కుంకుమార్చన నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. మొత్తం కార్యక్రమంలో సుమారు 5 వేల మంది మహిళా భక్తులు పాల్గొనడం విశేషం.



### అన్నదానం - ప్రసాదాల పంపిణీ

పూజా కార్యక్రమాల అనంతరం వేలాది మంది భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. చలిమిడి, లడ్డూ, పసుపు, కుంకుమ, తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన మహిళా కోఆర్డినేటర్లు, సేవాదళ సభ్యులు, స్వచ్ఛంద కార్యకర్తలు, అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



### ప్రముఖుల సందడి

ఈ మహోత్సవంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు ఉదయభాను, విజయవాడ కనకదుర్గ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు రమాదేవి, నందిగామ మాజీ ఎమ్మెల్యే జగన్మోహన్ రావు, వీరులపాడు మండలం ఎంపీపీ, ఎంపీడీవో, తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, సంగాని వెంచర్స్ అధినేత సంగాని రజనీకాంత్ పటేల్, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, ఎవీఖజీఖీ ముఖ్య సలహాదారులు యర్రా యోగేశ్వరరావు, ఎవీఖజీఖీ రాష్ట్ర కోఆర్డినేటర్ తూడి జనార్దన్ పటేల్, అరేపుల వెంకట రమణ,రామసాని శ్రీనివాస్ నాయుడు, వంగాల శ్రీనివాస్ రెడ్డి, దంతల భరత్ నాయుడు, సతీష్ దేవులపల్లి, గాలి వినయ్ తదితర ప్రముఖులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





### సుగుణానంద మహర్షి సందేశం

ఈ సందర్భంగా శ్రీ సుగుణానంద మహర్షి మాట్లాడుతూ, "గాయత్రీ దేవి ఆరాధన మానవ జీవితానికి ఆధ్యాత్మిక బలం, కుటుంబ సౌభాగ్యం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తుంది. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మహిళలు ధర్మానికి మూలస్తంభాలు. ప్రతి కుటుంబం ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించాలి" అని పిలుపునిచ్చారు.

### భక్తి పారవశ్యంలో ముగిసిన మహోత్సవం

భక్తుల "జై గాయత్రీ మాతా"... "జై వారాహి మాతా"... "గురుదేవ్ కి జై" నినాదాలతో శ్రీ అగస్త్య పీఠం పరిసరాలు మార్మోగాయి. వేలాది మంది భక్తుల భాగస్వామ్యంతో జరిగిన ఈ మహోత్సవం ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది.

-వాయిస్ టుడే







## రాజ్ సుక్ నగర్, అన్నపూర్ణ కాలనీలలో రోడ్ల సమస్యలు పరిష్కరించాలి



నాగారం, జూలై 19:-(వాయిస్ టుడే): నాగారం డివిజన్ పరిధిలోని రాజ్ సుఖ్ నగర్ అన్నపూర్ణ కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యపై నేడు స్థానిక ప్రజలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూమయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు కౌకుట్ల జీవన్ రెడ్డి, శ్రీశైలం, బాల నరసింహా, కాలనీ అధ్యక్షుడు జె. దాసు, జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యలపై స్థానికులతో విస్తృతంగా చర్చించి వారి అభిప్రాయాలు, సూచనలను తెలుసుకున్నారు. అలాగే 40 అడుగుల ప్రతిపాదిత రహదారికి సంబంధించిన అంశంపైనా చర్చించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు అనుకూలంగా త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## సూరారం డివిజన్‌లో ఎస్ఐఆర్ 2026 హెల్ప్ డెస్క్ కార్యక్రమాలను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై19(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 293 సూరారం డివిజన్ పరిది లో వెంకట్రామ్ నగర్ మస్తాన్ బిల్డర్ సమీపంలో డీసీసీ సెక్రటరీ మరి సంతోష్ ముదిరాజ్ గారు ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ 2026 హెల్ప్ డెస్క్ కార్యక్రమాలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎస్ఐఆర్-2026 ప్రక్రియపై అవగాహన కల్పించడం, అవసరమైన సమాచారం అందించడం మరియు నమోదు ప్రక్రియలో సహాయ సహకారాలు అందించేందుకు హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, ఎస్ఐఆర్ -2026 కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఓటర్లకు అవసరమైన సహాయం అందించడంలో హెల్ప్ డెస్క్‌లు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి అర్హులైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు,సురేందర్ రెడ్డి,మండల శివ కుమార్,బాబ్బన్, జగన్ ముదిరాజ్,సజ్జు ఖాన్,కృష్ణ రెడ్డి,అబ్బు,తదితరులు పాల్గొన్నారు.



## మాణికేశ్వరి నగర్‌లో కుటుంబానికి గండికోట కుమార్ ఆర్థిక సాయం

నాచారం (వాయిస్ టుడే): మాణికేశ్వరి నగర్‌కు చెందిన వరికుప్పల రాములమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు అంత్యక్రియల నిర్వహణ కోసం డీసీసీ ప్రధాన కార్యదర్శి గండికోట కుమార్‌ను ఆర్థిక సహాయం కోరారు. విషయం తెలుసుకున్న గండికోట కుమార్ వెంటనే స్పందించి, రాములమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, ధైర్యంగా ఉండాలని సూచించారు. గండికోట కుమార్ అందించిన సహాయానికి రాములమ్మ కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. గండికోట కుమార్ ప్రస్తుతం సికింద్రాబాద్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శిగా, వడ్డే ఓబన్న ఉత్సవ కమిటీ సభ్యుడిగా కొనసాగుతున్నారు.



## శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జులై 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ డివిజన్ దుండిగల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మ తల్లి బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మైసమ్మ తల్లి బోనాలా జాతర కార్యక్రమంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణా యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఆనంద్ కుమార్, మాజీ ఎంపీటీసీ నరేందర్, దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, ప్యాక్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, ప్యాక్స్ డైరెక్టర్ ఈ శ్రీనివాస్, వార్డు ప్రెసిడెంట్ నర్సింగ్ గౌడ్, ఆలయ కమిటీ మరియు కుమ్మరి మండల సంఘం అధ్యక్షులు విరేష్ ముదిరాజ్, సభ్యులు రాజు, సత్యనారాయణ, కృష్ణా, రమేష్, శ్రీశైలం, నాగరాజు, నందమ్, మరియు నాయకులు ఎల్లయ్య గౌడ్, ధార మహేష్, స్థానికులు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సాగుతున్న శ్రీ నహావారాహి ఆశాడ గుప్త నవరాత్రి ఉత్సవాలు



నాగారం, జూలై 19:-(వాయిస్ టుడే): శ్రీ మహావారాహి ఆశాడ గుప్త నవరాత్రి ఉత్సవాల్లో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన హోమాది కార్యక్రమాలలో నాగారం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. నాగారం డివిజన్ పరిధిలోని శ్రీ మహావారాహి దేవి ఆశాడ గుప్త నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఐదవ రోజు నిర్వహించిన చండీ హోమంలో నాగారంకు చెందిన అనేక మంది భక్తులు దంపతులు కలిసి భక్తి శ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ప్రార్థించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో నాగారం పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన అనేక మంది దంపతులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని చండీ హోమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. శ్రీ మహావారాహి అమ్మవారి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

## ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతా - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జూలై 19(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్‌లోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన స్థానికులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంచినీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం తదితర ప్రజా సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను ఆయనకు అందజేసి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వినతులను స్వీకరించిన కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు తమ కుటుంబ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆయనకు అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.



## 51వ ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ప్రోటోకాల్ & కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, జూలై19(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని 292 డివిజన్ ఎస్‌ఆర నాయక్ నగర్ జనప్రియ కాలనీ దగ్గర, నిర్వహించిన 51 వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, 292 డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ జనప్రియ కాలనీ వాసులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మీడియా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, టి.టి.కె. శ్రీను, బాబీ, నాగమణి, కిరణ్, సాధు యాదవ్, నర్సింహారెడ్డి, , శివ రెడ్డి, , గజ , ఎస్ఆర్ నాయక్ నగర్ జనప్రియ కాలనీ వాసులు మరియు టీమ్ బికెఆర్ సభ్యులు పాల్గొన్నారు.



## నాచారం సర్కిల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్

నాచారం (వాయిస్ టుడే): నాచారం సర్కిల్-8 పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్ నిత్యానంద్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ)ను కలిసి ఓటరు జాబితా సవరణకు సంబంధించి జరుగుతున్న ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీఎల్ఓ వద్ద ఉన్న ఫారం-40, ఫారం-38, ఫారం-43 దరఖాస్తులను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్, సుమారు 30, 50, 40 చొప్పున దరఖాస్తులను సంబంధిత అధికారిక ప్రక్రియ కోసం స్వీకరించారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ ప్రదీప్, బీఎల్ఓలు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల వారీగా పీఎస్-201కు జ్యోతిమయి, పీఎస్-202కు మహేష్, పీఎస్-203కు భాగ్య ఆధ్వర్యంలో దరఖాస్తుల సేకరణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమాన్ని సమన్వయంతో కొనసాగిస్తూ, ఓటర్లకు అవసరమైన సూచనలు అందించి ఫారాల స్వీకరణ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.




## సర్ సందేహాలకు హెల్ప్ డెస్క్

హైదరాబాద్ : జూలై 19;( వాయిస్ టూ డే): అంబర్‌పేట్ గోల్నాక డివిజన్ లో సర్ హెల్ప్‌డెస్క్ కార్యక్రమం నిర్వహణ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ంఱతీ) కార్యక్రమంలో భాగంగా గోల్నాక డివిజన్‌లోని శంకర్ నగర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై మాట్లాడారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ూ×= ప్రక్రియలో భాగంగా అవసరమైన ఎన్యూమరేషన్ ఫారమ్‌లను సకాలంలో నింపి సమర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్ , ఆర్కే బాబు , కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బండారి లేఔట్ పరిదిలోని ఎస్ఐఆర్ 2026 మెగా హెల్ప్ డెస్క్

### క్యాంపును ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జులై 19(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని లి275వ డివిజన్ బండారి లేఔట్ అధ్యక్షులు వరగాని వాసు అధ్యక్షతన పరధిలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ 2026 మెగా హెల్ప్ డెస్క్ క్యాంపును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్ఐఆర్ 2026 ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడం, అవసరమైన సమాచారం అందించడం, నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలకు సహాయం చేయడం కోసం ఈ మెగా హెల్ప్ డెస్క్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హన్మంతన్న మాట్లాడుతూ, - ఎస్ఐఆర్ 2026 కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి అర్హులైన ఓటరికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ సభలో కేటీఆర్ వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలు: మిద్దెల జితేందర్

### నిరుద్యోగులను మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌దేనని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడి విమర్శ

హైదరాబాద్, జూలై 20 (వాయిస్ టుడే): సరూర్‌నగర్‌లో నిర్వహించిన నిరుద్యోగుల సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు లిమిద్దెల జితేందర్‌లి విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతను ఇబ్బందులకు గురిచేసిన బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై విమర్శలు చేసే నైతిక హక్కు లేదని ఆయన పేర్కొన్నారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, సరూర్‌నగర్ సభలో కేటీఆర్ నిరుద్యోగులపై మొసలి కన్నీరు కారుస్తూ మాట్లాడారని, బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు న్యాయం జరగలేదని ఆరోపించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు




నిరుద్యోగులను కలిసేందుకు కూడా అవకాశం ఇవ్వని నాయకులు ఇప్పుడు వారి సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నపత్రాల లీకేజీలు, నియామక ప్రక్రియల్లో జాప్యాల కారణంగా వేలాది మంది నిరుద్యోగులు నష్టపోయారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నియామక ప్రక్రియలో ఉన్న అడ్డంకులను తొలగించి ఉద్యోగాల భర్తీకి వేగం తీసుకొచ్చారని తెలిపారు. తక్కువ కాలంలోనే 70 వేల మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘన విజయమని పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచిందని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం "ఇంటికో ఉద్యోగం" హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని, పదేళ్ల పాలనలో యువతకు న్యాయం చేయలేకపోయిందని విమర్శించారు. రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనతో పాటు ఆరు గ్యారంటీల అమలును సమర్థంగా కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తోందని, ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని మిద్దెల జితేందర్ ఆరోపించారు.

VOICE OF PRAJALU
వాయిస్
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
సోమవారం 20 జూలై 2026



## కీసర డబుల్ బెడ్ రూమ్ కాలని కమిటీ ఎన్నిక

నాగారం, జూలై 19:-(వాయిస్ టుడే): కీసర డబుల్ బెదురూమ్ కాలనీ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగళ వెంకట్ గౌడ్ ఉపాధ్యక్షులుగా కుంంటోళ్ల సత్యనారాయణ, ఎండి సాధిక్ పాషా, ప్రధాన కార్య దర్శి లుగా గంగాపురం రాజు, మేకల కృష్ణ, జూపల్లి వెంకటేష్ సలహా దారులుగా లక్ష్మి నారాయణ, లాలయ్య, సాయిలు, రాజు, రఫీయుద్దీన్ లను ఎన్నుకున్నారు.



## చేనేత రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
### ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల చేనేత సహకార సంఘం నూతన చైర్మన్ మరియు పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్‌గా ఎన్నికైన దాసి శంకర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం, ఆయనను చైర్మన్ కుర్చీలో కూర్చోబెట్టి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యఅభినందనలు తెలియజేశారు. నూతన పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ, సన్మానం చేసి,చేనేత రంగ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు.



## మాసాయిపేటలో వర్షం కోసం బొడ్రాయికి జలాభిషేకం

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్టమండలం మాసాయిపేటలో గ్రామ మహిళలు అంతా కలిసి వర్షాలు సమృద్ధిగా పడాలని వేడుకుంటూ బొడ్రాయికి జలాభిషేకం చేసారు. మొదట గ్రామ మహిళలు అందరూ ప్రతి ఇంటి నుండి జల కడువలతో కాలినడకన వెళ్ళి బొడ్రాయి ఎదురుగా పెట్టి బతుకమ్మ ఆడారు. అనంతరం జల కడువలు నెత్తిన పెట్టుకుని బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేసి బొడ్రాయికి జలాభిషేకం చేశారు. వర్షాలు బాగా కురవాలని పాడి పంటలతో రైతులు సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు.



## ఆంజనేయ నగర్ అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటా..
### కాలనీవాసులకు బండి రమేష్ భరోసా

కూకట్ పల్లి : జులై 19(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ గారిని ఆంజనేయ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ నివాసితులు ఈరోజు శ్రీ హిమదుర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల నిర్వహించిన బైలాస్ కమిటీ సమావేశంలో కాలనీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై బండి రమేష్ అందించిన విలువైన సలహాలు, సూచనలు కాలనీ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మార్గదర్శకత్వం అందిస్తూ, కాలనీ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, “నేను కేవలం ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, ఆంజనేయ నగర్ కాలనీ నివాసుడిగా కూడా మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటాను. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి నా వంతు కృషి చేస్తాను. కాలనీ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిలో మీతో కలిసి పనిచేస్తూ, నిరంతరం తోడుగా నిలుస్తాను” అని హామీ ఇచ్చారు.

బండి రమేష్ హామీపై కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, గంట సుబ్బారావు, రామానుజన్ రెడ్డి, ధర్మారావు, ప్రతాప్, హనుమాన్, శ్రీనివాస్, శ్యామ్, చక్రధర్, సుబ్బు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## SIR ప్రక్రియలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి: పోతగాని గోపాల్ గౌడ్




నాచారం (వాయిస్ టుడే): ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ ప్రక్రియలో ప్రతి అర్హత కలిగిన ఓటరు భాగస్వామి కావాలని బీజేపీ ఉప్పల్ నియోజకవర్గ SIR ఇన్‌చార్జ్, బీఎల్ఏ-1 పోతగాని గోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. నాచారం హెచ్‌ఎంటీ నగర్ డివిజన్‌లోని అన్నపూర్ణ కాలనీలో ఏర్పాటు చేసిన SIR హెల్ప్‌డెస్క్‌ల ద్వారా ఓటర్లకు అవసరమైన సేవలు, మార్గదర్శకత్వం అందించారు. ఈ సందర్భంగా ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన దరఖాస్తుల భర్తీపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏ-2 క్రాంతికుమార్, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు యోగేశ్వర్ రెడ్డి, గంధ మల్ల గోపి, మంజుల వాణి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. SIR ప్రక్రియను సకాలంలో పూర్తి చేసి, ఓటరు జాబితాలో వివరాలు సరిచూసుకోవాలని నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ఓల్డ్ MIG కాలనీలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే): భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ MIG కాలనీలోని బీ పార్క్ ప్రాంగణంలో BHEL MIG హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో, యశోదా హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరానికి భారతి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో యశోదా హాస్పిటల్‌కు చెందిన ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డా. కీర్తి మరియు డా. నిఖిల్ పాల్గొని కాలనీ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి నివాస ప్రాంతంలోనే ఉచితంగా అందించడం ఎంతో అభినందనీయమైన కార్యక్రమమని పేర్కొన్నారు. ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు ఇలాంటి ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ MIG కాలనీ అధ్యక్షులు రాజు, డైరెక్టర్ రాధాకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు రాణి యాదవ్, సంపత్ గౌడ్, రాకేష్, అరుణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికులకు జనసేన అండ..
### లేబర్ కార్డు--ఈ-శ్రమ్ భీమా నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి: జులై 19(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఏవీబీ పురంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిర్వహించిన లేబర్ కార్డు, ఈ-శ్రమ్ భీమా కార్డు నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ జాయినింగ్ కమిటీ సభ్యులు, కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-శ్రమ్ భీమా పథకం ద్వారా కార్మికులు, వారి కుటుంబాలకు సామాజిక భద్రతతో పాటు ఆర్థిక రక్షణ కూడా లభిస్తుందని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన కార్మికుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, రణదీప్, సింహాద్రి, ప్రసాద్, గోవింద్, శివశంకర్, దుర్యోధన, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్యంగా ఉండాలి
### కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్‌చెరు: కార్మికులు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సమర్థంగా సాధించుకోగలరని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో కోకా-కోలా కంపెనీ కార్మికులతో సమావేశమయ్యారు. త్వరలో జరగనున్న ట్రేడ్ యూనియన్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్థలోని పరిస్థితులు, యూనియన్ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.



## బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రుద్రారం నవీన్ గౌడ్ నియామకం

పటాన్ చెరు (వాయిస్ టుడే): రుద్రారం- బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రుద్రారం నవీన్ గౌడ్ ను నియమించిన జాతీయ బిసి సంఘం అధ్యక్షులు, వీ ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా ఈరోజు హైదరాబాద్ లోని బిసి భవన్ లో నియామక పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నవీన్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో తను చేస్తున్న కార్యక్రమలాను గుర్తించి నాకు పదవి ఇచ్చినందుకు, విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేస్తానని అన్నారు.అదే విదంగా అన్ని కమిటీలు వేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వీ ఆర్ కృష్ణయ్యకి, జాతీయ కో ఆర్డినేటర్ అరుణ్ కుమార్, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



## పలు కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్ చెరు (వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ లో జరిగిన మిరియాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతం జన్మదిన వేడుకలలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ మిర్యాల ప్రీతంని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీ వాస్తవ్యులు శేఖర్ నిర్వహించిన బోనాల ఉత్సవాలలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టు కుమార్ యాదవ్ బోనాల ఉత్సవాలలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని శంకర్ నగర్ వాస్తవ్యురాలు డొక్కు భారతీ కుమారి పెద్దకర్మ కార్యక్రమంలో మెట్టు కుమార్ యాదవ్ పాల్గొనడం జరిగింది.

## కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా “గిఫ్ట్ ఎ స్మైల్” కార్యక్రమంలో భాగంగా కుట్టు శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాల పంపిణీ

పటాన్ చెరు (వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గ మహిళా నాయకురాలు పద్మ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ,మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమతో కలిసి పాల్గొన్న పటాన్ చేరు మండల ఇంచార్జ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ముఖ్యంగా పాల్గొని శిక్షణ పొందిన మహిళలను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.




మహిళల ఆర్థిక స్వావలంబనకు ఉపాధి నైపుణ్యాలు ఎంతో అవసరమని, కుట్టు శిక్షణ వంటి కార్యక్రమాలు మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి కుటుంబ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో శిక్షణ పొందిన మహిళలు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమకు అందించిన శిక్షణ జీవనోపాధికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బీఆర్ఎస్ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేషం, ఇస్నాపూర్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు బాబా నిజాముద్దీన్,సెయింట్ మేరీ విద్యాసంస్థల యజమాని విలియమ్స్ గారు,మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, శిక్షణ పొందిన మహిళలు, కార్యకర్తలు మరియు ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ఘనంగా మున్నూరుకాపు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుల సన్మాన సభ

కుమురం భీం ఆసిఫాబాద్, జూలై 19 (వాయిస్ టుడే): కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మున్నూరుకాపు సంఘం నూతన జిల్లా కార్యవర్గ సభ్యుల సన్మాన సభ, ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హాజరై నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ, మున్నూరుకాపు సమాజ అభివృద్ధి, యువత సాధికారత, విద్య, ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. సమాజ సంక్షేమానికి సంఘాల పాత్ర ఎంతో కీలకమని, గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యవర్గ సభ్యులు సేవా భావంతో పనిచేసి సమాజ ఐక్యతకు దోహదపడాలని సూచించారు.

కార్యక్రమంలో అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పుటం పురుషోత్తం, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి, అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ గాడే సత్యం, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మేయర్ దర్ని మధుకర్, అదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దేవా స్వాతి రమేష్ బాబు, నిర్మల్ మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో మున్నూరుకాపు సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు యువత, మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని పలువురు వక్తలు సూచించారు. సమాజ ఐక్యత, విద్యా ప్రగతి, సంక్షేమ పథకాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు సంఘం నిరంతరం పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## ఆంగ్ల భాషా నైపుణ్యాలతో మెరిసిన బిర్లా విద్యార్థులు

### తల్లిదండ్రులను ఆకట్టుకున్న విద్యార్థుల ప్రతిభ..

### ప్రతిభావంతులకు ప్రశంసాపత్రాలు, బహుమతుల ప్రధానం



వరంగల్, జూలై 19: విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై పట్టు, భావ వ్యక్తీకరణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే లక్ష్యంగా వరంగల్‌లోని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన 'ఇంగ్లీష్ రీడర్స్ డెక్ కల్మినేషన్ డే--2026' వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ప్రదర్శించిన ఆంగ్ల భాషా నైపుణ్యాలు తల్లిదండ్రులు, అతిథులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ పాఠశాల విద్యా విధానంపై ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు విద్యార్థులు తమ వయస్సుకు తగిన విధంగా వినడం, మాట్లాడడం, చదవడం, రాయడం అనే నాలుగు ప్రధాన భాషా నైపుణ్యాలను ప్రతిబింబించే కార్యక్రమాలను ప్రదర్శించారు. స్వాగత ప్రసంగం, కథా వర్ణన, వాదోపవాదం, బహిరంగ ప్రసంగం, నాటికలు, పఠన నాటిక, నమూనా పార్లమెంట్, టెడ్ శైలిలో ప్రసంగాలు, వార్తల వాచనం, పుస్తక సమీక్షలు, పదసంపద ప్రదర్శనలు, ప్రాజెక్టుల సమర్పణ వంటి అంశాల్లో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ ప్రేక్షకులను అలరించింది. స్పష్టమైన ఉచ్చారణ, ధైర్యవంతమైన వేదిక ప్రదర్శన, భాషపై ఉన్న పట్టు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదే విధంగా నిర్వహించిన ఆంగ్ల భాషా ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన పదసంపద చార్టులు, వ్యాకరణ నమూనాలు, సృజనాత్మక రచనలు, విద్యా ప్రాజెక్టులు, పఠన పోర్ట్‌ఫోలియోలు తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు పాఠశాల అమలు చేస్తున్న వినూత్న బోధనా విధానాన్ని వారు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాత్‌ఫైండర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. వంశీ, పాత్‌ఫైండర్ హైస్కూల్ ఇనావోలు ప్రిన్సిపాల్ ఎం.డి. సుభానుద్దీన్, ట్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షురాలు వందన శ్యామ్, కార్యదర్శి జ్ఞానేశ్వర్ సింగ్, సలహాదారులు శ్రీధర్, బిల్లా రవి విద్యార్థులను అభినందించారు. పాఠ్యాంశాలతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బిర్లా విద్యాసంస్థల చైర్మన్ లయన్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే సమర్థులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు విద్యతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలకు తమ విద్యాసంస్థల్లో అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే బిర్లా ఓపెన్ మైండ్స్ విద్యా విధానం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జయప్రకాశ్, జనరల్ మేనేజర్ అనుపమ సిస్టా, ఆంగ్ల విభాగం అధ్యాపకులు, ఇతర విభాగాల ఉపాధ్యాయులు సమిష్టిగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడంలో బిర్లా ఓపెన్ మైండ్స్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుందని పలువురు ప్రశంసించారు.





## కాంగ్రెస్ పార్టీ నాయకుడి హత్య

### శనివారం రాత్రి పెట్రోల్ పోసి నిప్పంటించి నిందితులు

### చికిత్స పొందుతు ఆదివారం మృతి

### నిందితులను ఎన్‌కౌంటర్ చేయాలని వేడుకున్న మృతుడు

హనుమకొండ, జులై 19(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీకి చెందిన 14వ డివిజన్ మాజీ అధ్యక్షుడు అడుప మహేశ్‌పై శనివారం అర్ధరాత్రి దారుణ హత్యాయత్నం జరిగింది. ఎనుమాముల ఎన్టీఆర్ నగర్‌కు చెందిన అడుప మహేశ్‌ను దుండగులు నిర్మానుష్య ప్రదేశానికి పిలిచి, పెట్రోల్ పోసి నిప్పంటించారు. కాలిన గాయాలతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అడుప మహేశ్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే వరంగల్ ఎన్టీఆర్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అడుప మహేష్ శనివారం రాత్రి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో తన స్నేహితుడు జన్ను మధు ఫోన్ చేసి కోటిలింగాల వద్దకు రమ్మని పిలవగా వెళ్ళిన అడుప మహేష్ జన్ను మధు ఇద్దరూ కలిసి నిర్మానుష ప్రాంతంలో ఇద్దరు కలిసి మద్యం సేవిస్తుండగా అక్కడికి వచ్చిన పత్తి కుమార్ తనపై ఎమ్మెల్యేకు ఏమి చెప్పావని అడుప మహేష్ ను ప్రశ్నించగా సమాధానం చెప్పేలోపే పత్తి కుమార్ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను మహేష్ పై పోసి నిప్పంటించాడు. తీవ్ర గాయాలతోనే ప్రాణాలు దక్కించుకోవడానికి మహేశ్ ఎన్టీఆర్ నగర్‌కు చేరుకోగా స్థానికులు గమనించి ఆయనను ఆసుపత్రికి తరలించారు. తనపై హత్యాయత్నం చేసిన పత్తి కుమార్, తనకు సహకరించిన వారిని గుర్తించాలని మహేశ్ వీడియో ద్వారా పోలీసులను కోరారు. తనను, తన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన వేడుకున్నారు. కాగా ప్రధాన నిందితుడు పత్తి కుమార్ గతంలోనే ఒక హత్య కేసులో జీవిత ఖైదు పడి, బెయిల్‌పై బయటకు వచ్చాడని అడుప మహేశ్ తెలిపారు. రాజకీయ కక్షల వల్లే పత్తి కుమార్ ఈ దారుణానికి పాల్పడ్డాడని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ కు తరలిస్తుండగా మృతిచెందాడు.

### నిందితుడు పత్తి కుమార్ ను ఎన్‌కౌంటర్ చేయాలి..

తనపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్యాయత్నం చేసిన పత్తి కుమార్ ను ఎన్‌కౌంటర్ చేయాలని అప్పుడే తన ఆత్మ శాంతిస్తుందని అడుప మహేష్ పోలీసు అధికారులను వేడుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అసలైన నిజాయితీగల కార్యకర్తనైనా తనపై హత్యాయత్నం జరగడం దుర్మార్గపు చర్య అని ఆవేదన వ్యక్తం చేశాడు. కాంగ్రెస్ కార్యకర్తలపై ఇలాంటి ఘటనలు ఎక్కడ కూడా మళ్లీ పునరావృతం కాకుండా స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు చర్యలు తీసుకోవాలని, నిందితుడైన పత్తి కుమార్ ను కఠినంగా శిక్షించాలని, తన భార్య పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని చేతులు జోడించి వేడుకున్నాడు.

## ప్రజా పథం కార్యక్రమాన్ని ప్రారంభించిన అరవింద్ కుమార్ గౌడ్



నాచారం (వాయిస్ టుడే): సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వర కాలనీ డివిజన్‌లో ఆదివారం నిర్వహించిన 'ప్రజా పథం' కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు అరవింద్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పార్టీ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన, సికింద్రాబాద్ పార్లమెంట్ నాయకుడు నల్లెల కిషోర్, పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీజీ నాయుడు, సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకుడు గండికోట విజయ్, పార్లమెంట్ ముఖ్య నాయకులు బాలరాజ్ గౌడ్, కాసుల సుదర్శన్ రెడ్డి, అశోక్, తడక వినోద్, కాతా విజయ్ కుమార్, శ్యామ్ కుమార్, కరణం కిరణ్, విక్రమ్, ప్రసాద్ రావు, కట్ట రాములు, భాను ప్రకాష్, బాలాజీ గోస్వామి, రాజు, రామారావు, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సుల్తాన్‌బజార్ పోలీసుల చాకచక్యంతో తప్పిపోయిన బ్యాగ్ స్వాధీనం

హైదరాబాద్, జూలై 19: సుల్తాన్‌బజార్ పోలీసుల సత్వర స్పందన, అంకితభావంతో చేసిన దర్యాప్తు ఫలితంగా ఓ విద్యార్థికి చెందిన తప్పిపోయిన బ్యాగ్‌ను గుర్తించి బాధిత కుటుంబానికి అప్పగించారు. జూలై 10వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో డా. హీరాలాల్ దాస్ భార్య, కుమారుడు రిత్విక్ నారాయణగూడలోని స్మార్ట్ బజార్‌కు షాపింగ్ కోసం వెళ్లారు. తమ స్కూటీని బి–2 పార్కింగ్‌లో నిలిపి, అందులోనే పొరపాటున ఒక బ్యాగ్‌ను వదిలి వెళ్లారు. ఆ బ్యాగ్‌లో ఐసీఎస్‌ఈ పాఠశాల పుస్తకాలు, పెన్ డ్రైవ్, నగదు, ఇతర స్టేషనరీ సామగ్రి ఉన్నాయి.

షాపింగ్ ముగించుకుని సాయంత్రం సుమారు 7.20 గంటలకు తిరిగి వచ్చేసరికి బ్యాగ్ కనిపించలేదు. పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో, సీసీటీవీ ఫుటేజీ పరిశీలించేందుకు ప్రయత్నించినప్పటికీ వెంటనే సహకారం అందలేదు. దీంతో వారు డయల్–100కు ఫోన్ చేసి పోలీసుల సహాయం కోరారు. సమాచారం అందుకున్న వెంటనే నలుగురు హైదరాబాద్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. అందులో ఓ గుర్తుతెలియని వ్యక్తి స్కూటీపై ఉన్న బ్యాగ్‌ను తీసుకుని వెళ్లినట్లు గుర్తించారు. తదనంతరం సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేయగా, కానిస్టేబుళ్లు బి. రవీందర్, జయపాల్ కేసు దర్యాప్తును చేపట్టారు. కానిస్టేబుల్ బి. రవీందర్ పలు ప్రాంతాల సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అనుమానితుడి కదలికలను నారాయణగూడ వరకు గుర్తించారు. అర్ధరాత్రి వరకు దర్యాప్తును కొనసాగించారు. మరుసటి రోజు కూడా పట్టుదలతో విచారణ కొనసాగించిన కానిస్టేబుల్ బి. రవీందర్, చివరకు చిక్కడపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో పడేసిన బ్యాగ్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

అనంతరం సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ సమక్షంలో కానిస్టేబుల్ బి. రవీందర్ ఆ బ్యాగ్‌ను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా డా. హీరాలాల్ దాస్ మాట్లాడుతూ, సుల్తాన్‌బజార్ పోలీసుల వేగవంతమైన స్పందన, అంకితభావం, విధి నిర్వహణ పట్ల నిబద్ధత ప్రశంసనీయమని అన్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని ప్రజలకు అండగా నిలుస్తున్న హైదరాబాద్ పోలీసులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా ఆర్. లక్ష్మణ్ యాదవ్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్, జూలై 19: టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్. లక్ష్మణ్ యాదవ్ జన్మదిన వేడుకలు ఆదివారం అంబర్ పేట్ లో అత్యంత ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి. హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ యాదవ్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి భారీ కేక్ కట్ చేయించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ:. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆర్. లక్ష్మణ్ యాదవ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ముందుంటున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో లక్ష్మణ్ యాదవ్ మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఆర్. లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ:. తన పుట్టినరోజు సందర్భంగా విచ్చేసి ఆశీస్సులు అందించిన పెద్దలు, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నేత గుజ్జ కృష్ణ, దిలీప్ కుమార్ నేత తదితరులు పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
సోమవారం 20 జూలై 2026



## కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

తొర్రూరు, జులై 19 వాయిస్ టుడే : నీట్ 2026 ప్రశ్నపత్రం లీకేజికి నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఉపాధ్యాయ, విద్యార్థి, ప్రజా సంఘాల వేదిక తొర్రూరు బాధ్యులు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్మారక స్తూపం వద్ద టిపిటిఎఫ్ ఉపాధ్యాయ ధర్మిని సంపాదకులు సూరం ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం సంఘీభావ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ వల్ల 13 మంది విద్యార్థులు బాలవన్మమరణాలకు పాల్పడడం దారుణమన్నారు. నీట్ పేపర్ లీకేజికి నైతిక బాధ్యతగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ప్రముఖ పర్యావరణ వేత్త, విద్యా వేత్త సోనం వాంగ్ చుక్ శాంతియుతంగా నిర్వహిస్తున్న ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు బాగ్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజి బాధ్యులను శిక్షించి బాదిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ,టీపీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య , డీటీఫ్ రాష్ట్ర కౌన్సిలర్,పెద్ద వంగర ఎంఈఓ బుదారపు శ్రీనివాస్,టీయుటీఎఫ్ జిల్లా ఆధ్యక్షులు ధరావత్ కిషన్ నాయక్,టిపిటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొండం జనార్దన్,కొలుపుల శ్రీనివాస్, నాయకులు చింతల సురేష్,బోగ సంపత్,కొయ్యడ కుమార స్వామి,శనిగరం శ్రీనివాస్, జంపాల ఉప్పలయ్య,చైతన్య, ఈదురు రమేష్, వెంకన్న, తిరుమలేష్, సాదు శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు అమీర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

**నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా పూర్తి చేయాలని సూచనలి**

హనుమకొండ, జూలై 19 (వాయిస్ టుడే): రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా పూర్తి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, ఎస్ఐఆర్ ఇన్‌చార్జ్ నజీర్‌తో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కు పరిరక్షించేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను నింపించి ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసిన తొలి 100 మంది బూత్ లెవల్ ఏజెంట్లకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా సన్మానం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

**కాంగ్రెస్ నాయకుడు అడుప మహేష్‌కు నివాళి..**

సమీక్ష సమావేశానికి ముందు పెట్రోల్ దాడిలో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు అడుప మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నాయకులు రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. మహేష్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ రావలి రెడ్డి, నియోజకవర్గ, డివిజన్, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకతీయ వైభవానికి ప్రతీకగా మామునూరు విమానాశ్రయం

**కాకతీయుల వారసత్వం స్పష్టంగా ప్రతిబింబించేలా డిజైన్ రూపొందించాలి**

**డిజైన్ నమూనాలను పరిశీలించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



హనుమకొండ, జూలై 19(వాయిస్ టుడే): వరంగల్ చారిత్రక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా, కాకతీయుల కళా వైభవానికి ప్రతీకగా నిలిచే విధంగా మామునూరు విమానాశ్రయాన్ని నిర్మించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో భారతీయ దేవాలయ వాస్తుశిల్పం, శిల్పశాస్త్రం, వారసత్వ పరిరక్షణ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ స్థపతి, పీఈఎల్ఐసీ (ఆాజూాజ) ఇండియా ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి డా. ఈమని శివనాగి రెడ్డితో ఎంపీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించిన అనంతరం, మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన పలు ప్రాథమిక డిజైన్ నమూనాలను పరిశీలించి సవివరంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు విమానాశ్రయం రూపకల్పనలో వరంగల్ చారిత్రక విశిష్టత, కాకతీయుల వారసత్వం స్పష్టంగా ప్రతిబింబించేలా డిజైన్ రూపొందించాలని ఎంపీ సూచించారు. ఇందుకోసం కాకతీయుల నిర్మాణ శైలి, చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపదపై మరింత అధ్యయనం చేసి వాటి ప్రత్యేకతలను రూపకల్పనలో పొందుపరచాలని కోరారు. విమానాశ్రయంలో అడుగుపెట్టిన క్షణం నుంచే దేశ, విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు వరంగల్ ఒక గొప్ప చారిత్రక, సాంస్కృతిక నగరమనే భావన కలిగేలా నిర్మాణ శైలి ఉండాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా కాకతీయ కళాతోరణం, వేయి స్తంభాల ఆలయం శిల్పకళా వైభవం, కాకతీయుల అద్భుత వాస్తు సంప్రదాయాలు ప్రతిబింబించే అంశాలను విమానాశ్రయ నిర్మాణంలో పొందుపరచాలని సూచించారు. మామునూరు విమానాశ్రయం కేవలం రవాణా కేంద్రంగా కాకుండా వరంగల్ చారిత్రక గుర్తింపును ప్రపంచానికి పరిచయం చేసే సాంస్కృతిక చిహ్నంగా, కాకతీయుల వైభవాన్ని భావితరాలకు అందించే ప్రతీకగా రూపుదిద్దుకోవాలని ఎంపీ డా. కడియం కావ్య ఆకాంక్షించారు.

# కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి

**కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి**

**రైల్వే జేఏసీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ**

**డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం: రైల్వే జేఏసీ**

**రైల్వే జేఏసీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటాం.. స్థానిక యువత కల సాకారం కావాలి: ఎమ్మెల్యే నాయిని**




కాజీపేట, జులై 19(వాయిస్ టుడే): త్వరలో కాజీపేటలో ప్రారంభంకానున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించాలని, కాజీపేట రైల్వే డివిజన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ రైల్వే జేఏసీ, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం మడికొండ నుండి కాజీపేట జంక్షన్ వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ డిమాండ్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే జేఏసీ ఛైర్మన్ కొండ్ర నర్సింగరావు, కన్వీనర్ రాఘవేందర్ మాట్లాడుతూ కాజీపేట ప్రాంత ప్రజల దశాబ్దాల డిమాండ్ అయిన రైల్వే డివిజన్‌ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని కోరారు. కోచ్ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని దశలవారీగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజలు, యువత, ఉద్యోగ సంఘాలు, ప్రజాసంఘాలు ఉద్యమానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఆయువుపట్టు లాంటిదని, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్రంతో చర్చించాలని విజ్ఞప్తి చేశారు.

**జేఏసీ ప్రతి నిర్ణయానికి కట్టుబడి ఉంటాం: ఎమ్మెల్యే నాయిని**

అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు, కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాల కల్పన విషయంలో జేఏసీ తీసుకునే నిర్ణయాలకు తాము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. వరంగల్ ప్రాంత యువత తమ హక్కుల సాధన కోసం ఉద్యమానికి సహకరించాలని కోరారు. కేంద్రప్రభుత్వం స్థానిక యువతను దృష్టిలో పెట్టుకొని ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. ఈ ర్యాలీలో తాజా మాజీ కార్పొరేటర్లు విజయ శ్రీ రజాలీ, జక్కుల రవీందర్ యాదవ్, రాధిక రెడ్డి, తొట్ల రాజు యాదవ్, సీపీఎం నాయకులు చుక్కయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అరూరి సాంబయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు పుట్ట రవి, బండారి సురేందర్, బిఎస్పి నాయకులు బస్కె నాగరాజు, స్థానిక నాయకులు పసునూరి మనోహర్, సందెల విజయ్, రేణుకుంట్ల ఉమా మహేష్, మర్యాల కృష్ణ, బండి విజయ్, రావుల దయాసాగర్, భరత్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డిమాండ్లకు మద్దతు తెలిపారు.



## బీసీ ప్రముఖుల ఆత్మీయ సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే దాస్యం

**తెలుగు అకాడమీ ఛైర్మన్, మేర సహకార సంఘాల కార్పొరేషన్ ఛైర్మన్‌లకు ఘనంగా సత్కరం**

హనుమకొండ, జూలై 19 (వాయిస్ టుడే): ఇటీవల తెలుగు అకాడమీ ఛైర్మన్‌గా నియమితులైన రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటనారాయణ, మేర సహకార సంఘాల కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటరాజంలకు ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్‌లోని మాస్టర్ జీ కళాశాల ఆడిటోరియంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. మాజీ ఓబీసీ ఛైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యుడు, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్, శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ సారయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ సన్మాన గ్రహీతలైన వెంకటనారాయణ, వెంకటరాజంలను శాలువాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. వారు తమ కొత్త బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం బీసీ వర్గాల ఐక్యతకు, సామాజిక సమన్వయానికి ప్రతీకగా నిలిచింది.

## ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ పరీక్షలో ఘన విజయం

**న్యాయవాదిగా ఎంపికైన ఝురి బి గ్రామ యువకుడు లక్పతి వార్ యోగేష్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే )జూలై 19: బి.టెక్ మరియు ఎల్.ఎల్.బి పూర్తి చేసి గ్రామానికి కీర్తి తెచ్చిన యోగేష్‌కు సర్వత్రా అభినందనలు ఝురి బి, గ్రామానికి చెందిన యువకుడు లక్పతి వార్ యోగేష్ అరుదైన మైలురాయిని అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించారు. ఇటీవల వెలువడిన ఫలితాలలో ఆయన ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ పరీక్షలో ఘన విజయం సాధించి, అధికారికంగా అడ్వకేట్‌గా (న్యాయవాది) ఎంపికయ్యారు. యోగేష్ ప్రాథమిక విద్యాభ్యాసం నుండి ఎంతో ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందారు. మొదట ఆయన సాంకేతిక రంగం వైపు అడుగులు వేసి విజయవంతంగా బి.టెక్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత సమాజానికి సేవ చేయాలనే బలమైన సంకల్పంతో మరియు న్యాయవ్యవస్థపై ఉన్న మక్కువతో ఎల్.ఎల్.బి విద్యను అభ్యసించి పూర్తి చేశారు. న్యాయ విద్య అనంతరం దేశవ్యాప్తంగా నిర్వహించే అత్యంత కఠినమైన ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణత సాధించి, బార్ కౌన్సిల్‌లో సభ్యత్వం పొందడం విశేషం.

ఒక చిన్న గ్రామం నుండి వచ్చి, అటు సాంకేతిక విద్య ( బి. టెక్), ఇటు న్యాయ విద్య ఎల్ ఎల్ బి రెండింటిలోనూ రాణించి, నేడు న్యాయవాదిగా అత్యున్నత కౌన్సిల్‌కు ఎంపిక కావడం పట్ల ఝురి బి గ్రామ ప్రజలు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యోగేష్ సాధించిన ఈ విజయం స్థానిక యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు కొనియాడారు. న్యాయాన్ని రక్షించే పవిత్రమైన బాధ్యతతో ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో అణగారిన వర్గాలకు అండగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

# గ్రేటర్‌లో కమలం జెండా ఎగురవేయడమే లక్ష్యం..

**కేయూను కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే నాయిని నిర్వీర్యం చేస్తున్నారు**

**కేయూ భూములు క్రమంగా కబ్జాకు గురవుతున్నాయి**

**బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మారెడ్డి**



హనుమకొండ, జూలై 19 (వాయిస్ టుడే): రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి కమలం జెండా ఎగురవేయడమే లక్ష్యమని బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మారెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 49వ డివిజన్ నాగేంద్రనగర్‌లో డివిజన్ అధ్యక్షుడు ఆడెపు రాజు అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి గ్రేటర్ ఎన్నికలకు సమాయత్తం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**కేయూపై కాంగ్రెస్ వైఖరిని తప్పుబట్టిన బీజేపీ**

కాకతీయ యూనివర్సిటీని అభివృద్ధి చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేస్తున్న ప్రచారం వాస్తవాలకు విరుద్ధమని రావు పద్మారెడ్డి ఆరోపించారు. యూనివర్సిటీ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీకి భారీగా నిధులు కేటాయించిన ప్రభుత్వం, ఉత్తర తెలంగాణలో ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అయిన కాకతీయ యూనివర్సిటీకి మాత్రం తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు. యూనివర్సిటీలో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ శాశ్వత నియామకాలపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.

**టీచింగ్ స్టాఫ్ కొరతపై ఆందోళన..**

కాకతీయ యూనివర్సిటీలో అవసరమైన సుమారు 400 మంది అధ్యాపకుల స్థానంలో కేవలం 75 మంది మాత్రమే శాశ్వత అధ్యాపకులు పనిచేస్తున్నారని, పలు విభాగాల్లో ఒక్క శాశ్వత అధ్యాపకుడు కూడా లేని పరిస్థితి నెలకొన్నదని ఆమె తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాలలు సహా అనేక విభాగాల్లో పర్మనెంట్ ఫ్యాకల్టీ లేకపోవడం విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

**కేయూ భూములు క్రమంగా కబ్జాకు గురవుతున్నాయి..**

కాకతీయ యూనివర్సిటీ భూములు క్రమంగా కబ్జాలకు గురవుతున్నాయని, సుమారు 50 ఎకరాల భూమి కోల్పోయిన నేపథ్యంలో సరిహద్దుల గుర్తింపు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టినా అవి ముందుకు సాగకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. ఈ అంశంపై ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలు, కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి, భూముల రక్షణ కోసం భారతీయ జనతా పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని రావు పద్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డివిజన్ ఇన్‌చార్జి, పరకాల కౌన్సిలర్ విజయ్, బీజేపీ నాయకులు పవన్, రాజు, శక్తికేంద్రాల ఇన్‌చార్జిలు, బూత్ అధ్యక్షులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొబైల్ కోర్టులను పునరుద్ధరించాలి

## మంత్రి పొంగులేటికి న్యాయవాదుల వినతి!



(భద్రాచలం, జూలై 19 ). ఏజెన్సీ ప్రాంతాల్లో మొబైల్ కోర్టులను పునరుద్ధరించాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక న్యాయవాదులు ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు, ముఖ్యంగా మారుమూల గిరిజన గ్రామాల్లో నివసించే వారికి సులభంగా, త్వరితగతిన న్యాయం అందించే 'మొబైల్ కోర్టుల' వ్యవస్థను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన +ూ. ౯. చీశీ. 70 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా వారు వ్యక్తం చేసిన ప్రధానాంశాలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అసోసియేషన్ సవివరంగా వివరించింది. ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాల పరిధిలోని మారుమూల గ్రామ ప్రజలకు న్యాయం అందించే మొబైల్ కోర్టులు అందుబాటులో లేకపోవడం వల్ల, వారు న్యాయం కోసం సుదీర్ఘకాలం నిరీక్షించాల్సి వస్తోందని అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. సివిల్ న్యాయ పరిపాలనను ఆర్.డి.ఓ లు లేదా సబ్-కలెక్టర్లకు బదలాయించడం వల్ల, వారు తమ ఇతర పరిపాలనా పరమైన విధుల్లో బిజీగా ఉండి, న్యాయ విచారణపై దృష్టి సారించలేక పోతున్నారని అసోసియేషన్ పేర్కొంది. దీనివల్ల గిరిజన ప్రాంత ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని, ఇది వారి ఆర్థిక స్థితిని మరియు దైనందిన జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తోందని వారు వివరించారు. సరైన సమయంలో విచారణ జరగక, సామాన్య ప్రజలు తమకు జరిగిన అన్యాయానికి పరిష్కారం పొందలేక సతమతమవుతున్నారని వారు పేర్కొన్నారు.

మొబైల్ కోర్టులు కేవలం పరిమిత కాలానికి మాత్రమే ఏర్పాటు చేసినవి కావని, 'మలోత్ తిరిపి మరియు ఇతరలు వర్సెస్ మలోత్ రుక్మిణి మరియు ఇతరులు (2006( 2)ూాణ 650) కేసులు న్యాయమూర్తి గోపాల్ రెడ్డి గారు స్పష్టం చేసినట్లుగా బార్ అసోసియేషన్ గుర్తుచేసింది. ప్రభుత్వం ఈ జీవోను జారీ చేసే క్రమంలో ప్రస్తావించిన "కొడిమి రాజమ్మ" తీర్పును మరియు ఆగస్టు 20,2025 నాటి హైకోర్టు ఉత్వరులు తుది తీర్పులు కావని అవి కేవలం పెండింగ్ లో ఉన్నవని అసోసియేషన్ పేర్కొన్నది. అంతేకాకుండా న్యాయమూర్తి భీమపాక నగేష్ గారు ఆగస్టు 20 20న ఇచ్చిన ఉత్తర్వులు ఎక్కడ సివిల్ న్యాయాన్ని తిరిగి ఆర్డీవోలకు అప్పజెప్పాలని నిర్దిష్టమైన ఆదేశాలు లేవని వారు తెలిపారు.

ఇది భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 21 కల్పించిన "త్వరితగతి విచారణ " హక్కులకు పూర్తిగా విరుద్ధమని వారు పేర్కొన్నారు. చట్టబద్ధమైన ప్రతిపాదిక లేని జీవో ఆర్ టి నెంబర్ 70 ని తక్షణమే రద్దు చేయాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది.

ఏజెన్సీ ప్రాంత ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మొబైల్ కోర్టును యధా విధంగా తిరిగి ప్రారంభించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేయాలని భద్రాచలం అసోసియేషన్ కోరుకుంటుంది. ఈ వినతి పత్ర సమర్పణలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ఉపాధ్యక్షులు సున్నం రమేష్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్, పేరాల నాగరాజు, వలవల సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## సోనం వాంగ్‌చుక్ ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం

### ఢిల్లీకి చేరుకున్న సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ బృందం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 19: ప్రముఖ సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటిస్తూ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్, మాజీ న్యాయమూర్తి ఎం.ఏ. సలీం మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్ నాయకత్వంలో కమిటీ ప్రతినిధుల బృందం ఢిల్లీకి చేరుకుంది. ఈ సందర్భంగా కమిటీ నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ, పారదర్శక పాలన, ప్రజల హక్కుల సాధన కోసం శాంతియుతంగా జరుగుతున్న ఉద్యమాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సోనం వాంగ్‌చుక్ చేపట్టిన దీక్ష విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆయనకు సంఘీభావం ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారం సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలు ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కమిటీ నిరంతరం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ పర్యటనలో కమిటీకి చెందిన పలువురు సభ్యులు కూడా పాల్గొన్నారు.

## భైంసాలో ఘనంగా బోనాల పండుగ

### గట్టు మైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

### ఆలయ రహదారి నిర్మాణనికి 65 లక్షల నిధుల మంజూరు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) జూలై 19: భైంసా పట్టణంలో బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఆదివారం ఉదయం వేళ నుండి గట్టు మైసమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి అగుపడింది. గణేష్ నగర్ కిసాన్ గల్లీ, కోర్వగల్లీ, పలు కాలనీల నుండి ప్రజలు డప్పు చప్పులతో, బోనం కుండల తో అమ్మవారి చెంత కు చేరుకున్నారు.. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు పుష్కలంగా కురవాలని, పంటలు పండాలని గట్టు మైసమ్మ తల్లి ని మొక్కు కోవడం జరిగిందన్నారు.

### గట్టు మైసమ్మ ఆలయ రహదారి నిర్మాణనికి 65 లక్షల నిధులు

గట్టు మైసమ్మ ఆలయ రహదారి నిర్మాణానికి 65 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. వచ్చే ఆషాడం వరకు పనులను పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా షె డ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులు ఇవ్వనున్న ట్లు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తాత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావులరాము కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణాలకు ముప్పుగా మారిన సిద్ధాపూర్ శివారులోని రహదారి

వాయిస్ టుడే ప్రతినిధి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో పిట్లం, జూలై 19: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం సిద్ధాపూర్ శివారులోని పిట్లం--బాన్సువాడ ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రయాణికులకు నరకయాతనగా మారింది. రోడ్డంతా భారీ గుంతలు ఏర్పడగా, ఇటీవల కురిసిన వర్షాలతో అవి నీటితో నిండిపోయి గుంతల లోతు కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ మార్గంలో ప్రతిరోజూ విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు వందలాది వాహనాలతో రాకపోకలు సాగిస్తుంటారు. గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, వర్షం కురిసిన ప్రతిసారి ఈ రహదారిపై ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారుతోంది. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.





## పేద కుటుంబాలకు నిత్య అవసర వస్తువులు పంపిణీ

### పేదింటి బిడ్డల పెద్ద దిక్కు శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావన్

వాయిస్ టుడే ఝరాసంగం జూలై 20 : జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం చింతల గట్టు గ్రామపంచాయతీ పరిధిలో బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మొదటగా పూలమాల వేసి అంబేద్కర్ ఆశీస్సులతో దర్గాను సందర్శించి చర్చ్ కి వెళ్లి దైవానుగ్రహం పొంది పోచమ్మ తల్లిఅనుగ్రహం పొందడం జరిగింది మన ఊరు మన బిడ్డ మన స్థానికుడు మన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా తల్లి పేరున కొడుకు నిర్మించిన ఓ అద్భుతమైన రూపకల్పననే ఈ శాంతి ఫౌండేషన్. కోల్పోయిన దాని విలువ ఎంత అనేది పోగొట్టుకున్న వాళ్లకే తెలుస్తుందని ఈ సందర్భంగా తన తల్లి శాంతమ్మ జ్ఞాపకం చేసుకున్నారు మనం ఎవరికీ ఏది ఇస్తామో తిరిగి అదే మనకు వస్తుందని కన్నతల్లి ఆశయం నెరవేర్చడంలో నిజమైన విజయం ఉందని చింతల గట్టు గ్రామపంచాయతీ దగ్గర జరిగిన సమావేశంలో శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అన్నారు. దానం చేసే చేతులే సమాజానికి నిజమైన సంపదని పేదింటి బిడ్డలకు పెద్దదిక్కుగా నిస్వార్థమైన సేవ ప్రేమికుడిగా మీ ముందుకు ఈ చిరుకానుకలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో కడు పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మరియు బియ్యం పంపిణీ రోజువారి అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు డప్పుల దరువులతో ఆటపాటలతో గ్రామంలో ఉన్న అన్ని కులాలను ఏకం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విద్యాసాగర్. ఉప సర్పంచ్ ఖలీల్ భాషా.మరియు వార్డు సభ్యులు యువకులు గ్రామస్తులు మరియు బీమ్ ఆర్మీ టీం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి యువత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు

### నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)జూలై 19: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గ్రూప్-1, గ్రూప్-2 వంటి ప్రధాన నియామక ప్రక్రియలను సక్రమంగా నిర్వహించకుండా, అసలు నోటిఫికేషన్లు ఇవ్వకుండా,పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల భవిష్యత్తును దెబ్బతీశారు. అని సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ మాట్లాడినారు. ఇప్పుడు పనికిమాలిన సభ పేరుతో మరోసారి యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రెండున్నరేళ్లలోనే సుమారు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు పూర్తి చేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. వచ్చే రెండున్నరేళ్లలో కూడా మరిన్ని ఉద్యోగాల భర్తీ చేపడతాం అని యువతకు హామీ ఇస్తున్నాం.

## ఓటరు దరఖాస్తుల పరిశీలన వేగవంతం

పిట్లం, జూలై 19 (వాయిస్ టుడే ప్రతినిధి) : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటరు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకుడు అడ్వకేట్ రామిరెడ్డి కలిసి పరిశీలించారు. అధికారుల దృష్టికి రాని పెండింగ్ దరఖాస్తులను గుర్తించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గార్ల ఒడ్డు రోడ్డు నిర్మాణంపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ నోటీసు

### నిధుల వినియోగంపై ఫిర్యాదు.. 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఖమ్మం కలెక్టర్‌కు ఆదేశం



వాయిస్ టుడే/వైరా ప్రతినిధి: వైరా నియోజకవర్గం, ఏన్కూర్ మండలం, గార్ల ఒడ్డు గ్రామంలో షెడ్యూల్డ్ ట్రైబ్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ూూణఖీ) నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణంలో నిబంధనలు ఉల్లంఘించారనే ఫిర్యాదుపై జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ (చీజూ) స్పందించింది. మాజీ మండల ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ ఎ. వరలక్ష్మి సమర్పించిన ఫిర్యాదును విచారణకు స్వీకరించిన కమిషన్, ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు అధికారిక నోటీసు జారీ చేసింది. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ప్రాంతీయ కార్యాలయం (భువనేశ్వర్) నుంచి 2026 మే 29న జారీ చేసిన నోటీసులో, 2026 మే 4న అందిన ఫిర్యాదు ఆధారంగా కేసును విచారణకు తీసుకున్నట్లు పేర్కొంది. ఫిర్యాదులో గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖ అధికారులు శాఖను తప్పుదోవ పట్టిస్తూ, గార్ల ఒడ్డు గ్రామంలో ూూణఖీ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని, ఈ ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. గార్ల ఒడ్డు గ్రామం షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉండటంతో పెసా (ూజుూూ) చట్టం--1996 ప్రకారం గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు ముందుగా గ్రామ సభ ఆమోదం తప్పనిసరి. అయితే గ్రామ సభ అనుమతి లేకుండానే అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై పనులు నిర్వహించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో సంబంధిత రికార్డులు, పరిపాలనా అనుమతులు, చేపట్టిన చర్యల వివరాలను సమర్పించాలని కమిషన్ జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. నోటీసులో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ూ కింద కమిషన్‌కు ఉన్న అధికారాలను ప్రస్తావిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి నివేదిక సమర్పించాలని స్పష్టం చేసింది. అలాగే గడువులోగా సమాధానం అందకపోతే ఆర్టికల్ 338ూ(8) ప్రకారం సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలను వినియోగించి సంబంధిత అధికారులకు సమన్లు జారీ చేసి వ్యక్తిగతంగా లేదా ప్రతినిధి ద్వారా హాజరుకావాలని ఆదేశించే చర్యలు తీసుకునే అవకాశం ఉందని పేర్కొంది. ఫిర్యాదులోని ఆరోపణలపై తీసుకున్న చర్యలు, సంబంధిత రికార్డులు, పూర్తి వివరాలను 15 రోజుల్లోగా కమిషన్‌కు సమర్పించాలి" అని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ నోటీసులో పేర్కొంది. ఈ పరిణామం గిరిజన ప్రాంతాల్లోూజుూూ చట్టం అమలు, గ్రామ సభ అధికారాలు, ూూణఖీ నిధుల వినియోగంలో పారదర్శకత వంటి అంశాలపై



## నారుమళ్లు ఎండిపోతున్నాయి పోలవరం నీళ్లు ఇవ్వండి ప్రభో: రైతులు విన్నపం

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): నారుమళ్లు ఎండిపోతున్నాయి పోలవరం నీళ్లు ఇవ్వండి అధికారులను రైతుల కోరారు. పోలవరం ఆయకట్టు గ్రామాలు బండారుగూడెం తేలప్రోలు విరపనేని గూడెం తెంపల్లి బల్లిపర్రు ఆవుటపల్లి బి బీ గూడెం కొత్తగూడెం గొల్లనపల్లి గోపవరపు గూడెం కొండపావులూరు గ్రామ రైతులు నారు మాళ్ళు ఎండిపోతున్నాయని పోలవరం కాలవపై మోటర్లు పెట్టి నీళ్ళు తోడుతుండగా ఆదివారం అధికారులు ఈ డి సుభాని ఈ ఈ శిరీష జయ శ్రీ అధికారులు వచ్చి మోటర్లు ఆపించారు.రైతులు నారుమాళ్ళు ఎండిపోతున్నాయని నారుమాళ్ళు కన్న నీరు ఇవ్వాలని అధికారం కోరగా మాకు అధికారం లేదని పైన ప్రభుత్వానికి తెలియజేయాలని వారు కోరారు ఈ నేపథ్యంలో చేసేదిలేక రైతులు వెనుదిరిగి వెళ్లారు కొంతమంది రైతులు నారుమల్లులను రక్షించుంటం మాకు నీళ్లు ఇవ్వాల్సిందే పోలవరానికి మా పంట భూమి ఇచ్చాము మాకు నీళ్లు ఇవ్వకుండా కృష్ణాలో నీళ్లు ఇవ్వటానికి మేము ఒప్పుకోమని భీష్మించు కూర్చున్న రైతులు. కూటమి ప్రభుత్వం మంత్రి నిమ్మల రామ నాయుడు రైతుల బాధలను అల్లకించి నీళ్లు ఇవ్వాలని రైతులు కోరారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలియపరచగా ఆయన పై అధికారులతో మాట్లాడతానని సూచించారు



## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం సేవా సప్తాహంలో

### వీహెచ్‌పీ-బజరంగ్ దళ్ వృక్షార్పణ

వాయిస్ టుడే ప్రతినిధి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో : పిట్లం, జూలై 19: పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా విశ్వ హిందూ పరిషత్--బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సేవా సప్తాహ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆదివారం పిట్లం పాఠశాల ఆవరణలో వృక్షార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. "మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో సభ్యులు మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ సమతుల్యతను కాపాడాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిట్లం బజరంగ్ దళ్ సంయోజక్ మంచి రంజిత్, నాగరాజు, ఉడుగుల శ్రీకాంత్, ఉడుగుల రాము, నిఖిల్, కిట్టు, పవన్, దాసు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్‌టీయూటీఎస్ మాసపత్రిక సబ్ ఎడిటర్‌గా కూనారపు వెంకటరమణ



(భద్రాచలం, జూలై 19 ) టీఆర్‌టీయూటీఎస్ మాసపత్రిక సబ్ ఎడిటర్‌గా కూనారపు వెంకటరమణ నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల స్థానిక ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసారు. భద్రాచలంలోని టీఆర్‌టీయూటీఎస్ ప్రాంతీయ కార్యాలయం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కారంపూడి దశమ్ బాబు అధ్యక్షతన ఆదివారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో కూనారపు వెంకటరమణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దశమ్ బాబు మాట్లాడుతూ, కూనారపు వెంకటరమణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉపాధ్యాయ, విద్యా, సామాజిక సమస్యలపై అనేక ఉద్యమాలు చేపట్టి ఉపాధ్యాయులకు, ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. సంఘం పట్ల ఆయన అంకితభావం, సేవా దృక్పథాన్ని గుర్తించి టీఆర్‌టీయూటీఎస్ మాసపత్రిక సబ్ ఎడిటర్ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సంఘ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. కూనారపు వెంకటరమణ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల సమస్యలను మాసపత్రిక ద్వారా ప్రభుత్వం, సమాజం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు దగ్గుపల్లి శ్రీనివాసరావు, ఆర్. నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి టి.వి. సురేష్‌బాబు, పటేల్ లక్ష్మీనారాయణ, పినపాక ఎంఈఓ కొమరం నాగయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రెబ్బ శ్రీనివాసరావు, డి. వెంకటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
సోమవారం 20 జూలై 2026



## గన్నవరంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1981-82 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత ఘనంగా జరిగింది. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో 44 ఏళ్ల క్రితం పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులందరూ తిరిగి ఒకే వేదికపై కలుసుకొని సందడి చేశారు. పాఠశాలలో కలియ తిరుగుతూ అప్పటి తరగతి గది జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని, పాఠశాల మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న గన్నవరం సీఐ బీవీ శివప్రసాద్ మాట్లాడుతూ.... పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సుమారు నాలుగున్నర దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషకరమన్నారు. పూర్వ విద్యార్థులందరినీ తిరిగి ఒక చోటకి చేర్చిన ఒకచోటకు చేర్చిన కార్యక్రమం నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. జీవితంలో ఎంత ఎదిగినా పుట్టిన నేలను, విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను, గురువులను మర్చిపోకూడదని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ. సునీల మాట్లాడుతూ... పాఠశాలకు పూర్వ విద్యార్థులే విలువైన ఆస్తి అని చెప్పారు. పాఠశాల పురోభివృద్ధికి పూర్వ విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని కోరారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పి తమ అభ్యున్నతికి బాటలు వేసిన అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు . ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాలడుగు నాని, ఎండి. మగ్బుల్, ఎం. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి వాకిటి శ్రీహరి చొరువతో వదశాలకు స్థలం కేటాయింపు

**హర్షం వ్యక్తం చేసిన కటికె సంఘంలి**

**మక్తల్‌లో కటిక సంఘం వదశాల ప్రారంభోత్సవం**

మక్తల్ 19జులై వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలోని కటిక సంఘానికి గత 30 ఏళ్లుగా వదశాల లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను రాష్ట్ర మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి ప్రభుత్వానికి చెందిన సుమారు 12,000 గజాల స్థలాన్ని వదశాల నిర్మాణానికి కేటాయించి బోరు, మోటర్ ఏర్పాటు చేశారు. ఆ స్థలంలో నిర్మించిన వదశాలను నేడు ఘనంగా ప్రారంభించారు. సమస్య పరిష్కరించి సౌకర్యం కల్పించినందుకు కటిక సంఘం సభ్యులు మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి వాకిటి మానస హనుమంతు గారు, వార్డు కౌన్సిలర్లు శ్రీ విద్య నీల గౌడ్ గారు, రహీం పటేల్ గారు, వెంకటేష్ గారు, కాంగ్రెస్ నాయకులు అమర్ రెడ్డి గారు, కట్టా సురేష్ కుమార్ గారు, ఖఎఖ డైరెక్టర్లు శ్రీనివాసులు గారు, ఆంజనేయులు గారు రంజిత్ రెడ్డి గారు, మొహమ్మద్ ఫయాజ్ గారు, వాకిటి శ్యామ్ గారు, శంకర్ గారు, మూర్తి గారు, టైలర్ జమీర్ గారు కటిక సంఘం సభ్యులు, మిర్చి ఇస్మాయిల్ గారు జిక్రియ గారు సద్దాం గారు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత

భద్రాద్రి : మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దమ్మపేట-పాల్వంచ ప్రధాన రహదారిలో జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్‌టీ) నిధుల ద్వారా రూ.14 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రహదారి నిర్మాణ పనులకు రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలను నిరంతరంగా అమలు చేస్తూనే, మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. కొత్తగూడెం-పాల్వంచ ప్రాంతంలో రహదారులు, పట్టణ మౌలిక సదుపాయాలు, పారిశ్రామికాభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికుడిలా కృషి చేస్తా...

**డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆదేశాల మేరకు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం.**

**తమపై కుట్రలు చేస్తే సహించేది లేదు.**

**ప్రతి కాంగ్రెస్ నాయకుడు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలి**

**పార్టీ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం.**

**మేడిపల్లి డివిజన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి**



వాయిస్ టుడే న్యూస్, జులై 19 మేడిపల్లి : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ (మేడిపల్లి)కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి ఆధ్వర్యంలో 9వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా డీసీసీ ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి,పోచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె రాజేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మేడిపల్లి, కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేయాలని, పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని, పాత, కొత్త తేడా లేకుండా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తుంగతుర్తి రవి మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా ఎత్తిన జెండా దించకుండా నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన పలు రకాలుగా అవమానించిన భరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పోరాడారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ పార్టీల నుండి అనేకమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరిందని భావించామని, కానీ కొందరు నాయకులు పార్టీలో ఉంటూ పార్టీ ఆదేశాలను ధిక్కరించడం, కేవలం పదవుల కోసం మాత్రమే పనిచేయడం బాధాకరమని, తన వైపు ఏవైనా లోపాలు ఉంటే నిర్భయంగా తెలపాలని, వాటిని సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నానని, పాత, కొత్త అనే తేడా లేకుండా ప్రతి కాంగ్రెస్ నాయకుడు పార్టీ కోసం, పార్టీ నియమించిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అంటే ఒక పెద్ద కుటుంబం అని కుటుంబంలో అందరూ కలిసి రావాలని ఆయన కోరారు.అదేవిధంగా బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి డివిజన్ పరిధిలో పూర్తిస్థాయి కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని, పార్టీ కోసం నిబద్ధతతో పని చేసే ప్రతి ఒక్కరి పేరును పార్టీ అధిష్టానానికి అందిస్తామని, పార్టీ నిర్ణయించిన అభ్యర్థులతో కమిటీ ఏర్పాటు చేసి మేడిపల్లి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో ,కంటెస్టెడ్ కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జ్‌లు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఎన్ఎస్‌యూఐ, మహిళా విభాగం నాయకులు, యువకులు, కమిటీ సభ్యులు,మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 'నరకానికి దారి'గా మారిన కొనరావుపేట--చందుర్తి రహదారి

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం..**

**వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్**



కొనరావుపేట, జూలై 19 (వాయిస్ టుడే): కొనరావుపేట, చందుర్తి మండలాలను కలుపుతూ గోవిందరావుపేట తండాలోని పుట్టల మల్లన్న ఆలయం నుంచి సనుగుల గ్రామం వరకు సాగే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలకు నరకయాతనగా మారింది. రెండు మండలాల ప్రజలతో పాటు పుట్టల మల్లన్న ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులు ఈ రహదారిపైనే ఆధారపడుతుండగా, అధికారుల నిర్లక్ష్యంతో రహదారి అధ్వాన్నంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల వివరాల ప్రకారం, 2012లో నిర్మించిన ఈ రహదారికి అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. దీంతో రోడ్డు మొత్తం గుంతలమయంగా మారి ప్రయాణానికి అనువుగా లేకుండా పోయింది. ముఖ్యంగా గోవిందరావుపేట తండాలోని పుట్టల మల్లన్న ఆలయం నుంచి సనుగుల గ్రామం వరకు రహదారి పరిస్థితి మరింత దారుణంగా ఉందని వారు చెబుతున్నారు.

వర్షం పడిన ప్రతిసారీ రహదారిపై భారీగా నీరు నిలిచి బురదమయంగా మారుతుండటంతో ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి సమస్యను ఎన్నిసార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చినా, గెలిచిన తర్వాత రహదారి సమస్యను పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు.

రెండు మండలాల మధ్య నిత్యం వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, భక్తులు ఈ రహదారిని ఉపయోగిస్తున్నందున వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణానికి అనువుగా తీర్చిదిద్దాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన రహదారి పునర్నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

## భూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి



బూర్గంపాడు: భూముల రీ సర్వే, అటవీ, రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం బూర్గంపాడు మండలం సారపాకలోని ఐటీసీ అతిథి గృహంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, పోలీసు, రెవెన్యూ అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ రీ సర్వే పనుల్లో జాప్యాన్ని ఉపేక్షించేది లేదన్నారు. భూముల రీ సర్వే నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శ్రీనివాసగుట్టను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

కామేపల్లి: ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామేపల్లి మండలం మద్దులపల్లిలో 33 కేవీ సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే రాందాస్, ఖమ్మం కలెక్టర్ దివాకర టీఎస్, ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంద స్వామిదాస్‌కు నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు ప్రధానం




వాయిస్ టుడే న్యూస్, జూలై 19 ఘట్కేసర్ : జిహెచ్ఎంసి పోచారం డివిజన్ చౌదరి గూడ (మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ మండల్ చౌదరిగూడ (గ్రామ) నివాసి మంద స్వామిదాసు కు నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డును ఆదివారం రవీంద్ర భారతి ఆడిటోరియంలో ప్రధానం చేశారు.అందరికీ విద్య, విద్య అభ్యున్నతికి కృషి, సమాజ సేవ తదితర కార్యక్రమాలు సంపూర్ణ అక్షరాస్యత సేవలందిస్తున్నందుకు ఫలితంగా, గత 20 సంవత్సరాలుగా సొసైటీలో విద్యకు దూరంగా ఉన్న బాల కార్మికులను లేదా నిరుపేద విద్యార్థులను చేరదీసి అట్టి వారికి పుస్తకాల పంపిణీ, దుస్తుల పంపిణీ, వైద్య కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు శారద ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా నిర్వహించినందుకు మంద స్వామిదాస్ కు నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు ప్రధానం చేశారు. ఈ మేరకు రవీంద్రభారతిలో జరిగిన అవార్డ్ ప్రాధాన కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు డాక్టర్ పృథ్వీరాజ్ చేతుల మీదుగా స్వామిదాస్ నేషనల్ ఇండికేటర్ ఐకాన్ అవార్డులు అందుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలు బాల కార్మికులకు విద్యను విద్యతోపాటు వైద్యం అందించేందుకు కృషి చేశారు. ఇందుకు ఫలితంగా ఆయనకు నేషనల్ ఎడ్యుకేటర్ ఐకాన్ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మంద స్వామిదాస్ మాట్లాడుతూ, విద్య ఎవరికి సొంతం కాదని, విద్యతో నాస్తి దుర్భిక్షం. విద్యా కేవలం ఉద్యోగం కోసమే కాకుండా ఉపాధి కోసం సామాజిక సేవ కోసం ఉపయోగించాలని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో గత 20 సంవత్సరాలుగా పేద నిరుపేద విద్యార్థులకు విద్యను అందించేందుకు కృషి చేసినందుకు గర్వంగా ఉందని శారద ఎడ్యుకేషనల్ సొసైటీవారి ఆధ్వర్యంలో తమకు ఈ అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం నగరంలోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ శారద ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు డాక్టర్ పట్నం కమల్ మనోహర్ పట్నం సుజాత, రవీందర్, వెంకటేష్, మాధవి లత కేబి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**